పీహెచ్‌సీలో అరకొర వైద్యసేవలు

- బొమ్మలరామారం పీహెచ్‌సీలో వేధిస్తున్న సిబ్బంది కొరత
- ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు పోస్టులు
- ప్రైవేటులో వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బొమ్మలరామారం : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని పాలకులు చెబుతున్నా అచరణలో మాత్రం కనిపించడం లేదు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని నెలలుగా ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పీహెచ్‌సీ వచ్చే రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్య పరీక్షలు అందుబాటులో ఉండకపోగా సదుపాయాలూ అరకొరగానే ఉన్నాయి. పీహెచ్‌సీకి వస్తే పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని పలువురు వాపోతున్నారు.

ఇదిలా ఉండగా..

కలెక్టర్ హనుమంతరావు గిరిజన తండాలలో పర్యటించి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తూ ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించి వారిలో ప్రభుత్వ వైద్యంపై ఉన్న అపోహలు తొలగించాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. కానీ అత్యధిక గిరిజన తండాలు గల బొమ్మలరామారం మండలంలో మాత్రం అవేమి పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రాత్రి వేళ అందని వైద్యం

పీహెచ్‌సీలో ముగ్గురు స్టాఫ్ నర్సులకు ఇద్దరే అందుబాటులో ఉన్నారు. మరో స్టాఫ్ నర్స్ పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ఇద్దరు స్టాఫ్ నర్సులే వైద్య సేవలు అందిస్తున్నారు. రాత్రి సమయాల్లో నైట్ వాచ్‌మెన్ మినహా వైద్య సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో రాత్రి వేళ అత్యవసర సేవల కోసం వచ్చే రోగులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్డు ప్రమాదాల బారిన పడినవారు, కుక్క ,పాము, తేలు కాటుకు గురైన వారికి సరైన సమయంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



పీహెచ్‌సీకి రాత్రి సమయాల్లో వస్తే నైట్ వాచ్‌మన్ తప్పా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండరు. అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదు. అందక ఖాళీగా ఉన్నా పోస్టులను భర్తీ చేయడంతో పాటు 24గంట వైద్యం అందేలా చర్య తీసుకోవాలని కోరుతున్నాం. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నాం.

–జిల్లా పాపులు, మల్యాల

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పీహెచ్‌సీలో కొన్ని నెలలుగా ల్యాబ్ టెక్నీయన్, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారులకు దృష్టికి తీసుకెళ్లాం. వైద్య పరీక్షలు అందుబాటులో లేక పోవడంతో ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

– సుమలత, మండల వైద్యాధికారి, బొమ్మలరామారం

హెచ్‌ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి నియోజకవర్గ పరిధిలో హెచ్‌ఎండీఏ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం భువనగిరి పట్టణంలోని గంజ్‌మార్కెట్ యార్డులో హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన సీ ఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన రహదారి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ స్థలాన్ని ఏ సంస్థకు కేటాయించే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు. అనంతరం మండలంలోని చందుపట్ల గ్రామంలో రూ.58 లక్షలు, వీరవెల్లిలో రూ. 42లక్షలు, ముస్త్యాలపల్లి రూ. 30లక్షలు, బీమలకొండూరులో రూ. 32లక్షలు, కూనూరు లో రూ. 30లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేజ్ చిస్తి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, డీఈ కొండల్ రావు, టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, కూర వెంకటేష్, ఎలిమినేటి కష్టారెడ్డి, చిక్కుల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ పాశం శివనంద్, హెచ్‌ఎండీఏ అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇరాన్‌పై యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలి

భువనగిరిటౌన్ : ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. సోమవారం భువనగిరి బాబు జగ్జీవన్‌రాం చౌరస్తాలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా మద్దతు తెలపడంతో పాటు ప్రత్యక్ష యుద్ధానికి పూనుకోవడాన్ని యావత్ ప్రజానీకం వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేశం, పల్లెర్ల అంజయ్య, వడ్డేబోయిన వెంకటేష్ , ఎదునూరి మల్లేష్, కొండ అశోక్, కొండపురం యాదగిరి, బందెల ఎల్లయ్య, కొండమడుగు నాగమణి, కల్లూరి నాగమణి, మాటూరి కవిత, ఓవల్దాసు అంజయ్య, మచ్చ భాస్కర్, సిల్వేరు ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించం



జలాల్‌పురం గ్రామస్తులతో మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు తప్పవని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డితో కలిసి మండలంలోని జలాల్‌పురంలోని సర్వే నంబర్ 80లోని ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇళ్లు లేని వారందరూ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి వారి జాబితాను కలెక్టర్‌కు పంపించి కలెక్టర్ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలను ఇస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెలను తొలగించాలన్నారు. గతంలో ఇళ్ల స్థలాలను ఇవ్వాలని పలుమార్లు అధికారులకు దరకాస్తు చేసుకున్న న్యాయం జరగలేదని.. ప్రభుత్వం పట్టాలు ఇచ్చేంత వరకు గుడిసెలను తొలగించే ప్రసక్తే లేదని అన్నారు.

144 సెక్షన్ అమలు..

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించేందుకు సోమవారం సాయంత్రం భారీగా ఏఆర్ పోలీసులను రప్పించారు. గ్రామంలో చౌటుప్పల్ ఏసీపీ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలు చేశారు. చౌటుప్పల్ సీఐ రాములు ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొన్న ప్రదేశానికి గ్రామస్తులను ఎవ్వరిని వెళ్లనీయకుండా బాలాజీ వెంచర్ ఆర్చి, సబ్‌స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాత్రి ఏ క్షణమైనా గుడిసెలను తొలగించే అవకాశం ఉండడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న దయ్యాల నర్సింహా

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల సమయంలో గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహా అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పోచంపల్లి, దోతిగూడెం గ్రామాలలో దొడ్లకు ప్ర భుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డైరెక్టర్ బండారు నర్సింహా, జీపీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండె శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యుడు దుర్గం అయిలయ్య, నాయకులు నారి మల్లేశ్, జంగయ్య, బుగ్గ లక్ష్మయ్య, బండారి నరేశ్, మహేశ్, భిక్షపతి, దోటి రాములు, ముద్దం సత్తయ్య, మల్లయ్య, బీరప్ప, శ్రీశైలం, దుర్గం నర్సింహా, నరేశ్, అంజయ్య, నారి జంగయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ భవనానికి స్థలం కేటాయించొద్దు



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

భువనగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన స్థలాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి కేటాయించొద్దని కోరుతూ సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు మాట్లాడారు. కళాశాలకు చెందిన భూములను కళాశాలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలన్నారు. కళాశాలకు చెందిన భూములను ఇతరులకు కేటాయిస్తే ఎస్‌ఎఫ్‌ఐ తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణయాన్ని విరమించుకోవాలి

భువనగిరిటౌన్ : రెడ్‌క్రాస్ సొసైటీకి కళాశాల స్థలాన్ని ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థకు ఇచ్చే కళాశాల స్థలం ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలి

చౌటుప్పల్ : రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని శివసేన రాష్ట్ర అధ్యక్షుడు బాతరాజు వెంకటేశం , ప్రధానకార్యదర్శి పూస శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏసీపీ పటోళ్ల మధుసూధన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకుటు గేటి గణేష్, వంశీధర్ ఉన్నారు.

ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు ఎం.ఎ.ఇక్బాల్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో నామకులు మొరిగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, చెన్న రాజేష్, మాదాని నవీన్, మల్లేషం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మోటకొండూర్ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ టౌన్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, ఎండీ బురాన్, అనంతుల జంగారెడ్డి, జివిలికపల్లి వెంకటేష్, నల్ల జహంగీర్, బొలగాని లక్ష్మీనారాయణగౌడ్, బాల్ద లింగం, రేగు నాగులు, దడిగె మధు, పల్లపు మధు, బొట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడ్రన్ ధోబీఘాట్‌లను నిర్మించాలి

బొమ్మలరామారం : ప్రతి గ్రామంలో మోడ్రన్ దోబీఘాట్‌లు నిర్మించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రజక వృత్తిదారుల మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, భాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలోని సర్వేనెంబర్ 80లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య అన్నారు. సోమవారం జలాల్‌పురంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారిని కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ, ప్రసాదం విష్ణు, సీపీఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడురు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మధు, ప్రదీప్‌రెడ్డి, పాలకూర్ల ఆగయ్య, భాస్కర్, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

బ్యాగులు నోటు పుస్తకాలు అందజేత

వలిగొండ : మండలంలోని చిత్తాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసల విజయానంద్ సమకూర్చిన బ్యాగులు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను సోమవారం ఎంఈఓ భాస్కర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, విజయ, పరమేష్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయసాధనకు కృషిచేయాలి



భువనగిరిటౌన్ : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన సాగుతుందన్నారు. తెలంగాణలో అవినీతి రహిత పాలనకు వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు ప్రజలు మద్దతివ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం బాస్కర్, జగన్‌మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రత్నపురం బలరాం, రాళ్లబండి కష్టాచారి, ఉడుత భాస్కర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమార స్వామి ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మి, తేరాల శంకర్, అంకం శ్రీనివాస్, బైరి మహేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని, వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర , ఓబీసీ సెల్ కార్యవర్గసభ్యుడు రాజశేఖర్, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు పల్లెకాడి బసవయ్య, మేకల చొక్కారెడ్డి, గుండ్ల రాజు, యాట శ్రీనాథ్, సురకంటి భూపాల్ రెడ్డి, ముద్దం హరీష్, బద్దం వెంకట్‌రెడ్డి, రాఘవ రెడ్డి, సీత లక్ష్మయ్య, సాయికృష్ణ, భగవాన్, వంశీ, చంద్రవాస్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల , మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేషం, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మరాతి విజయలక్ష్మి, పట్టణ కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, బిరుదు శ్రీను, టంగుటూరి వెంకన్న, మధు, బద్దం మహేందర్‌రెడ్డి, శ్రీను, పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని సోమవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, నాయకులు రాగటి మత్స్యగిరి, లోడి వెంకటయ్య, లోడి మహేష్, బండారి సాయికృష్ణ, యాస శ్రీనువాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయసాధనకు కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్‌పాషా, కొక్కొండ లక్ష్మనారాయణ, శత్రు నాయక్, చెల్మయ్య, పురుషోత్తం రెడ్డి, శంకర్ నాయక్, పాండుయాదవ్, బాస్కర్, వేణు, భాను, యాదగిరి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్‌రెడ్డి, వెంపటి సురేష్, అవినాష్‌రెడ్డి, యాదగిరి, ఎల్లయ్య, సహదేవ్, ప్రశాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్ప నయాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు చినుకని మల్లేష్, కట్ట కృష్ణ, తోకల మహేందర్‌రెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, కడారి అయిలయ్య, కడవేరు పాండు, పబ్బు వంశీ, మలిగె వెంకటేశం, వేణు, నాగరాజు, రమాకాంత్, భాను, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందరర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎన్ రెడ్డి, నాయకులు ఆవుల భిక్షపతి, బొలుగుల భాగ్య, నిమ్మల రవి, పందిరి సమ్మయ్య, బండ యాదయ్య, జినుకల వెంకటేష్, బోగారం రాం దాసు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులనే గెలిపించాలి



రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థులనే గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. సోమవారం రామన్నపేటలో జరిగిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలకు దూరంగా ఉంటూ ఎన్నికల సమయంలో పట్టణాల నుంచి వచ్చి డబ్బులు, మద్యం వెదజల్లే నాయకులను గెలిపిస్తే గ్రామాలను దోచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, జంపాల అండాలు, గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, ఆవనగంటి నాగేష్, వేముల సైదులు, అంబటి మల్లారెడ్డి, లెనిన్, పులి భిక్షం, గోగు లింగస్వామి, తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న జిల్లా ఉద్యానవన అధికారి సుభాషిణి

రామన్నపేట : ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు ఉన్నాయని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి కె.సుభాషిణి అన్నారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో నల్ల రమాదేవి, చిలుముల ప్రతాప్‌రెడ్డిల వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాలుగు సంవత్సరాల్లో పంట చేతికి వస్తుందని, అంతర పంటలను సాగు చేసుకోవడంతో అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అజీజ్ అలీఖాన్, ఉద్యానవన అధికారి కె.కవిత, జిల్లా అధికారి ఖాజామొయినొద్దిన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రవెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన వంటగదిని ప్రారంభించారు. విద్యార్థులకు దాతలు సమకూర్చిన టై బెల్ట్, షూ, నోట్‌పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు బలరాం, రవీంద్రనాథ్‌గుప్త, హేమలత, సరిత, మధుసూధన్‌రెడ్డి, గొర్ల వైకుంఠం, మాజీ సర్పంచ్ యశోదా, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజు, వరలక్ష్మి, రజిత, అంగన్‌వాడీ టీచర్ శైలజ, ఆశా జ్యోతి, నాళ్ల చంద్రం, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



దాతలు అందజేసిన బ్యాగులు,షూ, బెల్ట్‌లతో విద్యార్థులు

వ్యక్తిపై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

అడ్డగూడూరు : వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై అడ్డగూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామ చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను ఈ నెల 21న లక్ష్మిదేవికాల్వ గ్రామానికి చెందిన కప్పల రాజేష్, అతడి స్నేహితుడు జి. నాగరాజు అడ్డుకుని డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అడ్డగూడూరు పోలీసులు, బ్లూ కోల్ట్ సిబ్బంది స్పందించి టిప్పర్లను అడ్డుకున్న చోటుకు వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రాజేష్, నాగరాజుపై మేకల పవన్, విద్యాసాగర్ అనే వ్యక్తులు ఆయుధాలతో దాడి చేశారు. ఈ దాడిలో రాజేష్‌కు తీవ్ర గాయాలై స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం అతడిని కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

మోత్కూరు : అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలో ఈ నెల 25న నిర్వహించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ల శ్రీరాములు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ కార్యదర్శి పల్లె భిక్షం, కూరెళ్ల రాములు, మెంట నగేష్, కూరెళ్ల పక్కీర్, కూరెళ్ల యాదగిరి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాకీ సుధీర్, గజ్జెల్లి రవి, కిరణ్ మహేష్, ప్రశాంత్, యాదగిరి, కడియం సంజీవ, బాబురావు, సోమయ్య, వీరయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొప్పుల కృష్ణారెడ్డికి నివాళి



కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మోత్కూరు : కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా (సాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా) అధికారి కొప్పుల శ్రీకర్‌రెడ్డి తండ్రి కొప్పుల కృష్ణారెడ్డి దశదిన కర్మ హైదరాబాద్‌లో సోమవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్రవెల్లి కృష్ణ పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్‌ను కలిసిన గూడూరు నారాయణ రెడ్డి



గూడూరు నారాయణరెడ్డికి పుస్తకాన్ని అందజేస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ

భువనగిరి : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రజల కథే తన ఆత్మకథ పుస్తకాన్ని గూడూరుకు అందజేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

మోత్కూరు : మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో తడి, పొడి, హానికరమైన చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ కె.సతీష్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, వార్డు ఆఫీసర్, ఆర్పీలు, మెప్మా, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలసంఘం చైర్మన్‌గా 11వ సారి ఏకగ్రీవం



బాలరాజురెడ్డి

రాజాపేట : మండంలోని మల్లగూడెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. చైర్మన్‌గా జెన్నపల్లి బాలరాజు రెడ్డి 11వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా రెడ్డబోయిన రా జు, గొడుగు కనకయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి నీల కుమార్, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



సీఐ వెంకటేశ్వర్లు

మోత్కూరు : మోత్కూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా సి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ ఎస్బీలో పని చేసిన ఆయన బదిలీపై మోత్కూరుకు వచ్చారు.

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



నూతన అధ్యక్షుడికి బాధ్యతలు అప్పగిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని లయన్స్ భవనంలో లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా తిరందాసు జగన్నాథ్, కార్యదర్శిగా అతహర్‌పాష, కోశాధికారిగా సిలువేరు మంగయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్‌కు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ జిల్లా మల్టిపుల్ మాజీ చైర్మన్ తీగల మోహన్‌రావు, క్లబ్ ప్రతినిధులు కోడె సతీష్‌కుమార్, కెవీ.ప్రసాద్, దాచేపల్లి ప్రకాష్, సత్యనారాయణ, నర్సింహ, రవీందర్‌రావు, మొగుదల రమేష్, కొసునం రాంరెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి, గోశిక కరుణాకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, నాంపల్లి రమేష్, ఉప్పు ఆంజనేయులు, వెంకటేశం, ప్రశాంత్ పాల్గొన్నారు.

మద్దెలమ్మ ఆలయ కమిటీ..

పట్టణ కేంద్రంలోని శ్రీమద్దెలమ్మ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు గోశిక స్వామి, అధ్యక్షుడు గుర్రం నర్సింహ, ఉపాధ్యక్షులుగా వనం రాజు, చిక్క నరహరి, ప్రధాన కార్యదర్శిగా గోశిక అంజయ్య, సహాయ కార్యదర్శులుగా కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, కోశాధికారిగా పిల్లలమర్రి యాదగిరి, సభ్యులుగా గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కర్నాటి శంకరయ్య, రుద్ర యాదగిరి, వనిత, వనం జయశ్రీ, బడుగు పావని, గడ్డం పద్మశ్రీలతో పాటు గౌరవ సలహాదారులు ప్రమాణస్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని పలువురు సన్మానించారు.